'అమరరాజా'తో స్థానికులకు ఉపాధి

- కంపెనీ ఆవరణలో కాలుష్యం కట్టడి చేయాల్సిందే
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 4 : దివిటిపల్లి శివారులో నిర్మాణమవుతున్న అమరరాజా లిథియం కంపెనీలో స్థానికులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీలేని పోరాటం చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలోనే అమర రాజా కంపెనీ నిర్మాణానికి సంబంధించి పూర్తిగా ఒప్పందాలు జరిగాయని, ఆ మేరకు స్థానికులు కంపెనీలో ఉద్యోగాలు పొందేలా కృషి చేస్తామన్నారు. ఈ కంపెనీ ద్వారా కాలుష్యం బయటికి రాకుండా రీసైక్లింగ్‌తోపాటు అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి కంపెనీ కాలుష్యం బయటికి రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమర రాజా కంపెనీ నిర్వహణ ఉంటుందన్నారు. ఈనెల 6న జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని, ప్రజలు స్వ చ్ఛందంగా సీఎంకు మద్దతు తెలియజేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు వినోద్‌కుమార్, సిరాజ్ ఖాద్రీ, రా ములు, లక్ష్మణ్‌యాదవ్, బెనహర్, అవే స్, తదితరలు ఉన్నారు.

డీఎస్సీలో అవకాశం కల్పించాలి

పాలమూరు, మార్చి 4: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో డీఈఈడీ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు టెట్/డీఎస్సీలో అవకాశం కల్పించాలని సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వారి విద్యా సంవత్సరం ఆగస్టు 2022లో ప్రారంభం అవ్వాల్సి ఉండగా, డిసెంబర్ 2022లో ప్రారంభమయ్యాయని, ఆగస్టు 2024లో ముగుస్తుందని తెలిపారు. తమ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ అవకాశం కల్పించాలని కోరారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

- స్టేట్ మానిటరింగ్ అధికారి వినయ్‌సింగ్
- ఇంటింటికీ తిరిగి చుక్కల మందు వేస్తున్న అధికారులు

దేవరకద్ర : పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

నారాయణపేటటౌన్ : క్యాతన్‌పల్లిలో వివరాలు తెలుసుకుంటున్న రాష్ట్ర పరిశీలకుడు వినయ్‌సింగ్, డీఐవో శైలజ

మిడ్జిల్ : రాణిపేటలో పల్స్ పోలియోను పరిశీలిస్తున్న డాక్టర్ శివకాంత్

నారాయణపేట టౌన్, మార్చి 4: ఐదేండ్లలోపు చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని ఎన్‌సీడీ(నాన్ కమ్యూనకబుల్ డిసీజెస్) స్టేట్ మానిటరింగ్ అధికారి వినయ్‌సింగ్, డీఐవో శైలజ అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ మండలాల్లో ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని వారు తనిఖీ చేశారు. దామరగిద్ద మండలంలోని క్యాతన్‌పల్లి, ఊట్కూర్, గుండుమాల్‌లో కార్యక్రమాన్ని సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో బృందాలు ఎంత మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారో ఆరా తీశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు,వైద్యాధికారిణి కిష్టమ్మ ఉన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, మార్చి 4 : మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం రెండో రోజు పల్స్ పోలియో చుక్కల మందుల పంపిణీ కొనసాంది. ఆయా గ్రామాల్లో ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామంలోని ఇంటింటికీ తిరిగి జీరో నుంచి ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేశామని, మంగళవారం కూడా ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామని ప్రాథమిక వైద్యుడు శరత్ చంద్ర తెలిపారు.

98శాతం పంపిణీ

మిడ్జిల్, మార్చి 4: పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ శివకాంత్ అన్నారు. మండలంలోని 98 శాతం వేసినట్లు తెలిపారు. సోమవారం గ్రామాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకుమార్, వైద్య సిబ్బంది మరియమ్మ, దేవయ్య, జంగయ్య, సంపత్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు సిబ్బంది ఉన్నారు.

సమయపాలన పాటించాలి

నారాయణపేట టౌన్, మార్చి 4: అధికారులు కచ్చితంగా సమయపాలన పాటించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. సోమవారం తన కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విధులకు హాజరైనప్పుడు ముందుగా బయోమెట్రిక్ హాజరు వేయాలని, సిబ్బందితో కూడా వేయించాలని ఆదేశించారు. జిల్లా వెబ్‌సైట్ అప్‌డేట్ కోసం అధికారులందరూ తమ వివరాలను కలెక్టరేట్ ఏవోకు అందజేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు సెలవులు ఉండవని పే ర్కొన్నారు. ప్రజావాణి రద్దు చేశామని, ప్రజలు ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టర్ కార్యాలయానికి రావద్దన్నారు.

ఈవీఎం గోదాముల పరిశీలన

మక్తల్ టౌన్, మార్చి 4: స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సోమవారం నారాయణపేట అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్ పరిశీలించారు. చుట్టుపక్కల బందోబస్తు చర్యల కోసం గోదామును పరిశీలించామని తెలిపారు. ఆయనతోపాటు తాసీల్దార్ సువర్ణరాజ్ ఉన్నారు.

క్రీడాకారులకు సత్కారం

మక్తల్ టౌన్, మార్చి 4: రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సత్కరించి, అభినందించారని సైక్లింగ్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా కార్యదర్శి బి.గోపాలం పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లారెడ్డి, విజయకాంతరావు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 4న నారాయణపేట జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను మక్తల్‌లో నిర్వహించామన్నారు. 140 మంది బాలబాలికలు పాల్గొనగా, ఆరుగురు రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 9నుంచి 10వ తేదీ వరకు మెదక్ జిల్లా రామాయంపేటలో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ తాసీల్దార్ సువర్ణ రాజు, అధ్యక్షుడు తాన్సింగ్, ఆంజనేయులు, శ్రీహరి, సత్య ఆంజనేయులు, పీటీబీ రూప, అబ్దుల్ రావు, రమేశ్, దామోదర్, క్రీడాకారులు ఉన్నారు.

ఆర్ఐగా బాధ్యతలు స్వీకరణ

నారాయణపేట, మార్చి 4 : పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ)గా శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన హైదరాబాద్‌లోని సీపీఆర్ హెడ్ క్వార్టర్స్ నుంచి పేటకు బదిలీపై రాగా, ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న శేఖర్ బాబు సీఏఆర్ అంబర్‌పేట్ ట్రైనింగ్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. ఆర్ఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రజావాణికి 5 ఫిర్యాదులు

పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 5 ఫిర్యాదులు అందాయి. ఎస్పీ యోగేశ్ గౌతమ్ బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలు తెలుసుకున్నారు. చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత సీఐ, ఎస్సైలకు ఫోన్‌లో ఆదేశించారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- డీపీవో వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వర్లు

భూత్పూర్, మార్చి 4 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఆయన మండలంలోని కప్పెట, లంబడికుంటతండా గ్రామాలను పరిశీలించారు. వేసవిలో ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. తాగునీటి ఎద్దడి కలుగకుండా ముందస్తుగా చర్యలను తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య, నర్సరీల పెంపకంపై సిబ్బంది అలసత్వం చేయొద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, వైస్ ఎంపీపీ నరేశ్, ఎంపీవో శ్రీదేవి ఉన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం

బహుమతులను అందజేస్తున్న అదనపు ఎస్పీ నాగేంద్రుడు

నారాయణపేట టౌన్, మార్చి 4: క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఆరోగ్యం కలుగుతాయని అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో లోకల్ బాయ్స్, కర్ణ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గతనెల 25 నుంచి ప్రారంభమైన ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్-1 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి అదనపు ఎస్పీ నాగేంద్రుడు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్రికెటర్ జీతూపటేల్, యూసుఫ్‌చాంద్, భార్గవ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

గౌరవం పెరిగేలా పోలీసులు పనిచేయాలి

- మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్

ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 4: పోలీసు వ్యవస్థపై ప్రజలకు గౌరవం మరింత పెరిగేలా విధులు నిర్వహించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ చెప్పారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆయా ప్రాంతాల పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

విద్యార్థులకు అభినందనలు

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 4: రాష్ట్రస్థాయి కరాటే టోర్నీ విద్యార్థులు పతకాలు సాధించడం అభినందనీయమని డ్రాగన్ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ మహబూబ్‌నగర్ అర్బన్ అధ్యక్షుడు మోసిన్ అన్నారు. రాష్ట్రస్థాయి టోర్నీ బంగారు పతకాలు సాధించిన ఐషా తస్లీం, షాఫియ జాతీయస్థాయి టోర్నీకి ఎంపికైనట్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. పేద విద్యార్థులకు ఉచితంగా కరాటే నేర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

నవాబ్‌పేట, మార్చి 4: మండలంలో సేవాలాల్ మహారాజ్ ఆలయం, బంజారా కల్యాణ మండపం నిర్మాణానికి మూడు ఎకరాల స్థలం కేటాయించాలని సోమవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి మండల సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఆయనను హైదరాబాద్‌లో కలిశారు.

మొదటి రోజు నిల్..

మహబూబ్‌నగర్, మార్చి 4 : స్థానిక సంస్థల శాసనమండలి సభ్యుడి ఉప ఎన్నికల నిమిత్తం నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. మొదటి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

సమాజ మార్పులపై అవగాహన ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

పాలమూరు, మార్చి 4 : స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా సాధికారిక విభాగం, సురక్ష పోలీస్ కళాబృందం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం వారి సమన్వయంతో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో జరిగే మోసాలను, ఆత్మహత్యలు, చిన్న వయస్సులో ప్రేమ వివాహం వలన జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం టూటౌన్ సీఐ ఎండీ.అజారుద్దీన్ మాట్లాడుతూ యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్‌ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ ఆర్.లావణ్య, మహిళా సాధికార విభాగం కన్వీనర్ వాసంతి, కళాజాతబృందం, అధ్యాపకులు ఉన్నారు.

గురుకులాల్లో మిగులు సీట్ల భర్తీ

పాలమూరు, మార్చి 4: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ ఎస్సీ గురుకులాల్లో మిగులు సీట్ల భర్తీకి 2024-25 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9తరగతుల్లో ఖాళీ సీట్ల(బ్యాక్‌లాగ్) భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లొరెన్స్‌రాణి తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉన్న మిగులు సీట్లను రాత పరీక్ష ఆధారంగా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు WWW.TSWREIS.QC.IN ద్వారా 4వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు ఏప్రిల్ 21వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kothlabad కి చెందిన Cherlakola Anjaneyulu Reddy S/o Ch. Animi Reddy, aged 40 years, Occ: Employee, R/o H.NO.2-13/1, Kothlabad, Mahabubnagar Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential House open plot No.1169, extent 146.66 Sq.yards, in Sy.No.224, 230/Part, 231/Part, 232/Part, 233/Part, 234/Part, 235/Part and 236/Part, situated within the limits Hemajipur Village, Balanagar Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** 33 ft. Road, **West:** Plot No.1154, **North:** Plot No.1168, **South:** Plot No.1170.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Dharmapur Village కి చెందిన P. Venkatesh S/o P. Shanthappa, aged 49 years, Occ: Business, R/o H.No.5-8, Narsapur H/o Dharmapur Village, Mahabubnagar Mandal & Dist., **Applicant / Borrower,** P. Ramesh S/o P. Venkatesh, aged 25 years, Occ: Pvt. Job, R/o H.No.5-8, Narsapur H/o Dharmapur Village, Mahabubnagar Mandal & Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house plot belongs to H.No.5-9 (old) 7-9 (new) extent 350 Sq.yards, situated within the limits of Narsapur H/o Dharmapur Village, Mahabubnagar Mandal & Dist., **Bounded by: East:** 5ft sheri & H.No.7-9 of Vadde Ramulu, **West:** Land of others, **North:** 10 ft road & land of others, **South:** House of P. Krishnaiah & 3 ft. sheri

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, మార్చి 4: మహబూబ్‌నగర్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల ఫౌండేషన్ కోర్సు(గ్రూప్1, 2, 3, 4)తో పాటు బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు ఈనెల 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చే సుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష సోమవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాల ని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించరాదన్నారు. ఇంతకు ముందు ఏ స్టడీ సర్కిల్‌లోనూ కోచింగ్ తీసుకొని ఉండరా దన్నా రు. దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులకు ఈనెల 10 న ఉదయం 11నుంచి మ ధ్యాహ్నం 1గంట వర కు మహబూబ్‌నగర్‌లో ప్రవేశ పరీక్ష ఉంటుం దన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు www.tsstu dycircle.co.in వెబ్‌సై ట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

బాలానగర్, మార్చి 4 : మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాలకు గిరిజన బాలబాలికల నుంచి మార్చి 22లోగా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఆర్‌సీవో నాగార్జునరావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో https://tsemrs .telanagana.gov.inలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బాలానగర్, కల్వకుర్తిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

నవాబ్‌పేట, మార్చి4: మండలంలోని మల్లారెడ్డిపల్లిలో మంగళవారం నుంచి ఈనెల 17వ తేదీ వరకు శివాలయ ప్రారంభోత్సవ, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు రాములు, లింగమయ్య తెలిపారు.

పంచాయతీ కార్మికుడిపై దాడి

రాజాపూర్, మార్చి 4: గ్రామ పంచాయతీ కార్మికుడిపై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన సోమవారం రాయపల్లిలో చోటు చేసుకున్నది. ఎస్సై రవి కథనం ప్రకారం గ్రామానికి చెందిన పాశం యాదయ్య గ్రామ పంచాయతీలో దినసరి కూలీగా పనిచేస్తున్నారు. పంచాయతీ ట్రాక్టర్ నడపడంతోపాటు, వాటర్‌మెన్ పనులు చేస్తున్నారు. ఉదయం చెత్త సేకరణ కోసం గ్రామంలో తిరుగుతుండగా రమేశ్‌గౌడ్ అనే వ్యక్తి వచ్చి మంచినీళ్లు ఎందుకు వదులుతలేవని ట్రాక్టర్‌పై నుంచి కిందికి లాగి దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

సేవలకు ప్రసంశలు

బాలానగర్, మార్చి 4 : మండలంలోని పెద్దరేవల్లికి చెందిన ఆర్ఎంపీ జానకమ్మను సీవీ రామన్ అకాడమీ సేవ సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు సోమవారం హైదరాబాద్‌లో సన్మానించారు. ఆర్ఎంపీగా చేస్తున్న సేవలకు గానూ మహిళా సేవ వైభవరత్న ప్రశంసాపత్రం, అవార్డును అందజేశారని జానకమ్మ తెలిపారు. ఈ అవార్డును సేవా సాంస్కృతిక సంస్థ నిర్వాహకుచే అందుకున్నట్లు తెలిపారు.

చిరుత కలకలం

- చిరుతపులిదాడిలో రెండు లేగదూడలు మృతి
- భయాందోళనకు గురవుతున్న రైతులు

హన్వాడ, మార్చి 4 : మండలంలో చిరుతపులి సంచారం కలకలం రేపుతున్నది. మండలంలోని రామన్నపల్లిలో వెంకటయ్య అనే రైతు శనివారం పొలం దగ్గర పశువులను కట్టేసి ఇంటికి వచ్చారు. ఆదివారం ఉదయం పశువుల వద్దకు వెళ్లి చూడగా చిరుతపులి దాడిలో లేగదూడి మృతి చెందింది. అదే విధంగా ఆదివారం సాయంత్రం వేపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య పొలం దగ్గర పశువులను కట్టేసి వచ్చాడు. సోమవారం ఉదయం వెళ్లి చూడగా లేగ దూడను చిరుతపులి హతమార్చిందని చెప్పారు. రెండు రోజులు వరుసగా చిరుతపులి పశువులపై దాడి చేయడంతో ఆయా గ్రామాల రైతులు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచారంతో రాత్రి వేళలో పొలాలకు వెళ్లేందుకే జంకుతున్నారు. అటవీ అధికారులు వెంటనే చిరుతను బంధించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

జనగర్జన మహాసభ పోస్టర్ విడుదల

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కుల సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 4: జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో బీసీ జనగర్జన మహాసభ పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ పాలమూరులో ఈనెల 10న బీసీ జనగర్జన మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని కుల, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కులసంఘాల అధ్యక్షుడు లక్ష్మీకాంత్, మహేందర్, బుగ్గన్న, దుర్గేశ్, సత్యం, ఆశన్న, శేఖర్, సాయిలు, ఆంజనేయులు ఉన్నారు.

క్రిస్టియన్ దండోరా పోస్టర్ ఆవిష్కరణ..

ఈనెల 14న జిల్లా కేంద్రంలోని దళిత క్రిస్టియన్ దండోరా గర్జన సభ పోస్టర్‌ను అంబేద్కర్ కళాభవన్‌లో ఆ సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 14న పట్టణంలో నిర్వహించే దండోరా గర్జనకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దళిత క్రిస్టియన్‌లు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత క్రిస్టియన్ దండోరా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సామెల్, నర్సింహులు, బాలరాజు, సురేశ్, కృష్ణ పాల్గొన్నారు.

న్యాయయాత్రకు స్వాగతం

హన్వాడ, మార్చి 4: మండలంలోని గొండ్యాల మునిమోక్షం, మాదారం, కొనగట్టుపల్లి, హన్వాడ గ్రామాల్లో పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయ యాత్ర చేపట్టారు. ముందుగా ఆయా గ్రామాల్లో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్, సురేందర్ రెడ్డి, ఎన్‌పీ వెంకటేశ్, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటయ్య, బొట్టు శ్రీను ఉన్నారు.

శ్రీశైలం బయలుదేరిన శివభక్తులు

మాగనూర్, మార్చి 4: మండల కేంద్రానికి చెందిన శివభక్తులు ఇరుముడితో సోమవారం శ్రీశైలం బయలుదేరారు. అంతకుముందు గ్రామ శివారులోని రామలింగేశ్వర ఆలయంలో స్వాములకు ప్రవీణ్‌స్వామి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. పూజల అనంతరం పాదయాత్రగా 27మంది శివస్వాములు, గ్రామస్తులు బయలుదేరారు.

మక్తల్‌లో..

మక్తల్ టౌన్, మార్చి 4 : మక్తల్ నుంచి శివస్వాములు సోమవారం శ్రీశైలానికి బయలుదేరారు. స్థానిక మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో గురుస్వాములు వెంకటరెడ్డి సమక్షంలో ఇరుముడి కట్టుకొన్నారు.

ఘనంగా ఇరుముడి పూజ

రాజాపూర్, మార్చి 4: మండలంలోని తిర్మలాపూర్‌లో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం శివస్వాములు జ్యోతిర్లింగ పూజ, ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సుశీల పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఖానాపూర్‌లోనూ శివస్వాములు ఇరుముడి ధరించి శ్రీశైలానికి బయలుదేరారు. కార్యక్రమంలో పుల్లారెడ్డి, రమేశ్‌నాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, ముస్తఫా, విష్ణు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇసుక పర్మిషన్ రిజెక్ట్

మాగనూర్ మార్చి 4 : మండలంలోని గురురావులింగంపల్లిలో 198మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ఒకసారి 25, మరోసారి 23 ట్రాక్టర్ల ఇసుక పర్మిషన్ కోసం పంచాయతీరాజ్ ఏఈ ధర్మరాజు ఎమ్మార్వో సతీశ్‌కుమార్‌కు దరఖాస్తు పంపారు. నిజానికి 198 మీటర్ల సీసీరోడ్డు కోసం దాదాపు 25 ట్రాక్టర్ల ఇసుక మాత్రమే సరిపోతుంది. కానీ ఎక్కువ మొత్తంలో ఇసుక పర్మిషన్ కోసం దరఖాస్తు చేయడంతో పంచాయతీ రాజ్ అధికారిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలోనే కొందరు ఈ వ్యవహారాన్ని తాసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తాసీల్దార్ సతీశ్‌కుమార్ సోమవారం ఏఈ ధర్మరాజును సంప్రదించగా ఇసుక ఎంత అవసరమో చెప్పలేకపోయారని తెలిపారు. దీంతో రెండోసారి దరఖాస్తు చేసుకున్న 23 ట్రాక్టర్ల డీడీని తాసీల్దార్ రిజెక్ట్ చేసి వెనక్కి పంపించినట్లు తెలిపారు. ఎంత కావాలో అంతే ఎస్టిమేట్ వేసి ఇవ్వాలని ఏఈకి సూచించామని తాసీల్దార్ పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోండి

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 4: జిల్లాలో నిరుద్యోగ, యువతీ, యువకులు ఉపాధి కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో తెలిపారు. బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, జర్దోషి, కంప్యూటర్, ఏసీ మెకానిక్, మొబైల్ రిపేర్, సీసీ కెమెరా, హౌస్‌వైరింగ్ కోర్సుల్లో మూడు నెలల శిక్షణ అందజేస్తామని తెలిపారు. ఇప్పటికే 12 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. 13వ విడుత శిక్షణ కోసం ఆసక్తి గల వారు మార్చి 17వరకు గడువుపెంచామని, పాత డీఈవో కార్యాలయంలో గల వృత్తి శిక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9441565895ను సంప్రదించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మూసాపేట, మార్చి 4 : రాత్రి సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుజాత తెలిపారు. మండలంలోని అచ్చాయిపల్లికి ఇటీవల సీసీ రోడ్లు వేయాలని మూసాపేట పెద్ద వాగు నుంచి అనుమతికి మించి ఇసుక ను తరలించారు. సీసీ రోడ్ల పేరుతో డంపు చేసిన ఇసుకను ఆదివారం రాత్రి రెండు ట్రాక్టర్లలో నింపి అక్రమంగా గాజులపేటకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారనే గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై వెళ్లి ఆ ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించా రు. ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేయడంతోపాటు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమం గా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సులో సురక్షిత ప్రయాణం

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 4: ఆర్టీసీ బస్సులో సురక్షిత ప్రయాణం చేయవచ్చని మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి అన్నారు. 2023 దసరా పండుగ సందర్భంగా మహిళ, పురుష ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన లక్కీ డ్రాను సోమవారం మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల సమక్షంలో నిర్వహించి, విజేతలను ఎంపిక చేశారు. మహిళా విభాగంలో శారద, శశికళ, భాగ్యలక్ష్మి, రబియ ఉన్నారు. పురుషుల విభాగంలో నీలయ్య, వెంకటస్వామి, వినోద్‌గౌడ్, నవీన్‌రెడ్డి, కల్యాణ్ ఉన్నారని తెలిపారు.